17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,20 జనవరి 2024

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

భీమవరం,మేజర్ న్యూస్: స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయవాడలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ నెల 9 నుండి 18 వరకు జన్ భగీధారి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను పి.ఎస్.ఎం బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై జిల్లా వ్యాస రచన స్థాయి పోటీలను నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్థానిక కలెక్టరేట్‌లో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పి.ఎస్.ఎం గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని బి.హెచ్. దివ్య శ్రీలక్ష్మి ప్రథమ బహుమతి, ఇదే పాఠశాలకు చెందిన ఎం.జ్యోతి ద్వితీయ బహుమతి, వీరవాసరం మండలం రాయకుదురు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పి.వెన్నెల తృతీయ బహుమతి గెలుపొందారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో వై కె వి అప్పారావు, డీఈవో ఆర్.వెంకటరమణ, గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిపిఓ మల్లికార్జునరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటర్ల తుది జాబితా

– జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్ న్యూస్ : ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తుది జాబితా రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర చీఫ్ ఎలెక్ట్రోకాల్ అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కు తెలియజేసారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తుది జాబితా, ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు తో ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఫారం-7 ద్వారా అందిన అభ్యంతరాలపై సమగ్ర విచారణ చేసి తప్పులు లేని ఓటర్ల తుది జాబితా సవరణకు చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు సిబ్బందికి అందరికీ ఎన్నికల ప్రక్రియ నిర్వహణ నియమ నిబంధనలపై శిక్షణ అందించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తుది జాబితా రూపొందిస్తున్నామని ,జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నియోజకవర్గాల ఈఆర్ఓలు సత్యనారాయణ, బాబ్జి, గీతాంజలి, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, ప్రభృతులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం,మేజర్ న్యూస్:ఈ నెల 26న నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ వశిష్ట సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. గత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని అదే తరహాలో అధికారులు వారికి కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ విజయవంతం చేయాలని తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆనుకుని ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే పోలీస్ పెరేడ్ ను సిద్ధం చేయడంతో పాటు పోలీస్ బ్యాండ్, జెండా ఆవిష్కరణ వేదిక,బందోబస్తు, తదితర అంశాలకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా విద్యా శాఖ అధికారి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య, మార్కెటింగ్, డ్వామా, పీఆర్, డీపీవో, హౌసింగ్, విద్య, డీఆర్డీఏ, మెప్మా, ఆర్డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, హెల్త్ తదితర శాఖలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలు ప్రతిభంబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లకు ప్రణాళిక ప్రకారం రూపొందించి సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్.పి వి.భీమారావు, భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు, కలెక్టరేట్ ఏవో వై కే వి అప్పారావు,వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల అర్జీలపై దృష్టి సారించాలి

భీమవరం,మేజర్ న్యూస్ : ఉద్యోగుల అర్జీలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేటు లోని జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబర్ నందు ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లాలోనీ వివిధ మండలాలు నుండి వచ్చిన ఉద్యోగుల అర్జీలను జిల్లా రెవిన్యూ అధికారి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల గ్రీవెన్స్ డే చక్కని వేదిక అని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు సర్వీసు మేటర్స్, పెన్షన్ సమస్యలు, ఆర్థిక పరమైన అంశాలు, క్రమశిక్షణ కేసులు, మెడికల్ రియంబర్స్మెంట్ సమస్యలపై విజ్ఞాపనలను జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ప్రతినెల 3వ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే నందు అర్జీలు అందజేసి సమస్యలను పరిష్కరించు కోవాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 14 దరఖాస్తులు అందాయి.గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె శోభారాణి, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెపి అప్పా రావు, తదితరులు పాల్గొన్నారు.

కేతవరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

టి.నరసాపురం,మేజర్ న్యూస్ : టి.నరసాపురం మండలం లోని కేతవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1997-2002) బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమావేశం స్థానిక పాఠశాలలో నిర్వహించబడింది. కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సవాలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులో తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడానికి కృషి చేస్తాము అన్నారు. అనంతరం విధ్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వేముల సత్యనారాయణ, ఎ సర్వేశ్వర రావు, ఎస్ కిరణ్ బాబు, కె కుటుంబరావు, కె భూమయ్య, ఉప్పులూరి ప్రసాద్ బాబు లను ఘనంగా సన్మానించారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

టి.నరసాపురం,మేజర్ న్యూస్: మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని సామాజిక వేత్త పెండ్యాల అభిషేక్ బాబు తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో మత్స్యకారుల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా బత్తుల రమేష్,ఉపాధ్యక్షుడు కొత్తూరి వెంకటేష్,కార్యదర్శి ముల్కీ యేసు, కోశాధికారి బుడుపుల రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అభిషేక్ బాబు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ అందే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో గుండె పోతురాజు, ధనరాజు,చిట్టియ్య,జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి తరలిన యువత

టి.నరసాపురం,మేజర్ న్యూస్: విజయవాడలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్రవారం మండలంలోని బంధంచర్ల, టి.నరసాపురం, రుద్రకోటరాజుగూడెం, ఇందిరాకాలని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అంబేద్కర్ యువత, వైసిపి నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు తరలి వెళ్లారు. బంధంచర్ల, టి.నరసాపురం గ్రామాల్లో యువత అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాను. అనంతరం ఆర్టిసీ బస్సులు, కారులు ఇతర వాహనాల్లో తరలి వెళ్లారు.

తెలుగువారి కీర్తిని చాటి చెప్పిన యోగి వేమన

భీమవరం,మేజర్ న్యూస్:తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.యోగి వేమన జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొని, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, తదితరులు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రచించి ప్రజా కవిగా గుర్తింపబడ్డారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి గణపతిరావు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకట రమణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె మురళీకృష్ణ, జిల్లా ట్రైబల్ అధికారి డి పుష్పరాణి, జిల్లా కలెక్టరేటు ఏవో వైకెవి అప్పారావు, హాస్టల్ వెల్ఫేరు అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

22న ఓటర్ల తుది జాబితా -క్లైమ్‌లు పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

– అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

భీమవరం,మేజర్ న్యూస్:విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం-2024, ఇతర సమస్యలపై కలెక్టర్లు,డిఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్ఓలు, ఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల వరకు అధికారులంతా అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలన్నారు. 2023 అక్టోబర్ 27 డ్రాఫ్ట్ రోల్ ప్రకటన తర్వాత వచ్చిన ఫామ్-6,7,8 క్లెయిమ్స్ అన్నింటిని విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని క్లెయిమ్స్ వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఈ నెల 22 తుది ఓటర్ల జాబితా ప్రకటన అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తుది ఓటర్ల జాబితాలోని అన్ని అంశాలను కూలంకుశంగా తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్వోలు, ఇఆర్వోలు, ఎలక్షన్ సెక్షన్ ఎన్నికల సెక్షన్ డి.టి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలు బాధ్యతతో పూర్తి చేయాలి

– అధికారులకు జెసి రామ్ సుందర్ రెడ్డి ఆదేశం

భీమవరం,మేజర్ న్యూస్: జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్, సమిత్వ, ధాన్యం కొనుగోలు, సివిల్ సప్లై, సర్వే - యఫ్ లైన్, సబ్ డివిజన్ తదితర ఆరు అంశాలపై జిల్లా అధికారులతో శుక్రవారం జిల్లా జాయింటు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ఆచంట, పాలకొల్లు, పెనుమంట్ర, పోడూరు, యలమంచిలి మండలాల రైతు భరోసా కేంద్రాలకు ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, కె చెన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లిఖార్జున రావు, డియస్ వో యన్ సరోజ,జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఏయస్ వో యం రవి శంకర్, జిల్లా కలెక్టరు కార్యాలయం ఎ వో వైకెవి అప్పారావు, జిల్లా కలెక్టరేటు ల్యాండు సూపర్డెంటు సి హెచ్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రబీలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

– జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ 'కైగాల'

భీమవరం,మేజర్ న్యూస్: రబీ సాగులో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు సంబంధిత అధికారులను కోరారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాలను చైర్మన్ కైగాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షలు 17 వేల మెట్రిక్ టన్నులు ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలు చేయుటం పట్ల రైతులు చాలా సంతోషంగా వ్యక్తం చేశారని, వారి తరుపున జిల్లా కలెక్టరు పి.ప్రశాంతికి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా యంత్రాంగానికి రైతుల తరఫున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజులలో సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు సకాలంలో నగదు జమ చేశారని, అయితే కొంత మంది రైతులకు బకాయిలు ఉన్నాయని అవి కూడా నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆయన కోరారు. రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఏప్రియల్ 30 వ తేదీ వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, నీటిపారుదల శాఖ ఇఇ యం.దక్షిణామూర్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబ రావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, కెఎయస్ యస్ శ్రీనివాస రావు, అనిల్ కుమారి, ఎ.పార్వతి, యం బాబూరావు, యం.హరి ప్రసాదు, సి.హెచ్ శ్రీనివాస్, ఉండి కెవికె కోఆర్డినేటరు యం మల్లిఖార్జున రావు, వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా, మండల అధికారులు, పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే 'కొఠారు'

ఏలూరు,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా విజయవాడలో 206 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం (సామాజిక న్యాయ మహా శిల్పం),స్మృతివనం ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో దెందులూరు నియోజక వర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్ళారు.ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో కలపర్రు టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం పూర్తి చేసుకొని బస్సులు, కార్లలో పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు విజయవాడకు బయలుదేరారు. ప్రత్యేక బస్సులలో వెళ్లిన వారికి ఎంఎల్ఎ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.

మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక విధానాలపై పోరాటం

ఏలూరు,మేజర్ న్యూస్ :కేంద్ర మోడీ ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మోసగించిందని సంయుక్త కిసాన్ మోర్చా- కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు విమర్శించారు.శుక్రవారం ఏలూరు ఐఎఫ్టియు జిల్లా కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా- కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా రిపబ్లిక్ డే సందర్భంగా ఈ నెల 26న ఏలూరులో నిర్వహిస్తున్న రైతులు కార్మికుల ట్రాక్టర్లు, బైకుల ర్యాలీను జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరండ్ల శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి, బి.కె.ఎం.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, కాంగ్రెస్ కిసాన్ సెల్ ఏలూరు నగర నాయకులు కె ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, అదానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తున్నారని ఆరోపించారు.

ఐఎఎల్ డైరీ ఉపయుక్తం -డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమవరం,మేజర్ న్యూస్: ఐఎఎల్ రూపొందించిన డైరీలు న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి కక్షిదారులకు, పోలీసులకు ఎంతో ఉపయుక్తమని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లబోయిన రంగారావు అన్నారు. ఐఎఎల్ రూపొందించిన 2024 డైరీలను భీమవరంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీల్లో ఎంతో సమాచారం ఉందని కోర్టు సెలవులు, ఎంగేజ్మెంట్, సెలవులు తదితర అంశాలపై అందరికీ ఉపయోగకర గా ఉంటుందని ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా చెల్లబోయిన రంగారావును న్యాయవాదులు సత్కరించారు. కార్యక్రమంలో ఐఎఎల్ జిల్లా కార్యదర్శి ఏలేటి న్యూటన్,సభ్యులు వై.వి.ఆనంద్,ఎన్.మాణిక్యాలరావు,సాగర్ కె.నాగారాజు పాల్గొన్నారు.